# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **నేనూ-చీకటి** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 12. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 13. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 15. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 16. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 20. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 22. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 24. | **ఔనా...!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 26. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 29. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 30. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 31. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 32. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 34. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 35. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 37. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 38. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 39. | **కథావాహిని - 2011** | 21 మంది రచయితలు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 40. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 41. | **ఒకే ఒక్క మిథునం** *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 400-00 | రు. 300-00 |
| 42. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 43. | **కథావాహిని - 2012** | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 44. | **కుజుడి కోసం** *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 45. | **మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు** | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 46. | **హంతకత్రయం** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **రామకాండం** *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 48. | **అజ్ఞాత శత్రువు** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/ మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్‌ట్రస్ట్

"యద్భావం తద్భవతి"

ఇం.నెం. 1-9-286/2/P - (విద్యానగర్ ...)

విద్యానగర్ :: హైదరాబాద్ - 500044

సంపుటి : 12
సంచిక : 9
డిసెంబరు : 2012

241

పేజీలు : 100
వెల :
₹ 25/-

# రచన
ఇంటింటిపత్రిక

ముఖచిత్రం : హంతకత్రయం :: చిత్రకారుడు : బాపు (1958)

చిరునామా : 1-9-286/2/ P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన : హత్యా సాహిత్యం : ఆరుద్ర 72

## కథలు

కథాపీఠం కథ : గాజు గోడలు
- 'వేద' 23

కథాపీఠం కథ : స్నేహ బంధం
- ఎన్.ఎం.రాజేశ్వరి 28

కథాపీఠం కథ : బ్రేక్ దర్శనం
- లక్ష్మీ రాఘవ 43

కథాపీఠం కథ : అమ్మమ్మలు
- డి. లలిత 48

డాలర్ సంహాద్రి
- వి. నరసింహారెడ్డి 53

అనగనగా ఒక మంచి కథ :
ఉదరపోషణార్థం
- వేమూరి సుబ్రహ్మణ్యం 60

తిరిగొచ్చిన బాల్యం
- తాతిరాజు శ్రీజ్యోత్స్న 74

## సీరియల్ రచనలు

శత్రుదేవోభవ - వసుంధర 11

రామకాండం
- కవన శర్మ 34

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 92

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96

## శీర్షికలు

ఉత్తర రచన 6

అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 7

పజిలింగ్ పజిల్ - 241
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం
- వసుంధర 85

## అక్కడక్కడక్కడా

బాపు కార్టూన్లు

వచ్చే సంచికలో .....
బీనాదేవీయం - కొత్త సీరియల్ ప్రారంభం

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

***సంపాదకుడు***

**వై.వి.యస్.ఆర్.యస్. తల్పశాయి**

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***


# సామాన్యుల్లో పఠనాసక్తిని పెంపొందించిన సాహిత్యం!

**ఆ**ధునిక వచన సాహిత్యాన్ని సామాన్యులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత తొలిగా జంపన, కొవ్వలి గారలకు దక్కుతుంది. ఆ తర్వాత అందుకు దోహదపడింది యాభైయ్యవ దశకంలో పాకెట్ బుక్స్‌గా వచ్చిన డిటెక్టివ్, సాంఘిక, చారిత్రక, జానపద నవలలు అన్నది నిఖార్సయిన నిజం! *(చూడుడు : ఈ నెల ప్రత్యేక రచన)*. అలా పుస్తక పఠనానికి అలవాటు పడిన వారు కాలక్రమేణా తమ తమ అభిరుచుల మేరకు అత్యుత్తమ గ్రంధాలను చదువసాగారన్నది సత్య దూరం కాదు!

సుప్రసిద్ధులైన రచయితలు, విభిన్న వృత్తుల ప్రముఖులు కూడా మానసిక ఆహ్లాదం కోసం ఇలాంటి తేలికపాటి పుస్తకాలను చదవడం సర్వసామాన్యం! పెర్రీమాసన్ సృష్టికర్త ఎరల్ స్టేన్లీ గార్డ్‌నర్, షెర్లాక్స్ హోమ్స్ సృష్టికర్త సర్ ఆర్థర్ కానన్ డోయల్, అగాధా క్రిస్టీ, కొమ్మూరి సాంబశివరావుగారల నవలలు ఈ నాటికీ అప్రతిహతంగా సేల్స్ రికార్డులు సృష్టిస్తుండడం అందుకు సజీవ ఉదాహరణ!

మొదటి పాకెట్ బుక్ డిటెక్టివ్ నవల 'ఆనకట్ట మీద హత్య' అంటారు. ఆ నవలా రచయితగా సుప్రసిద్ధ సాహిత్యకారుడు ఆరుద్రగారు సామాన్య పాఠకుల విస్తరణకు నాంది పలకడం అన్నది ఒక గొప్ప చారిత్రాత్మక సంఘటన! ఆ వరవడిలో ఆరుద్రగారు 'పలకల వెండిగ్లాసు', 'అణాకొక బేడ స్టాంపు' లాంటి ప్రసిద్ధ నవలలు వ్రాశారు. ఇంకా ఓ డజను డిటెక్టివ్ కథలను ఆనాటి 'డిటెక్టివ్' మాసపత్రికలో ప్రచురించేరు.

'ఆ కథలు నా దగ్గిర ఉన్నాయి' అంటూ ప్రచురణకు అనుమతి అడిగితే ఆరుద్రగారు సంతోషపడి, 'తప్పకుండా వేయండి' అంటూ, 'అవేవీ నా దగ్గర లేవు – వీలయితే వాటి జెరాక్స్ కాపీలు పంపండి' అని అడిగేరు. ఆ విధంగా వారి అనుమతితో 1992–93లో 'రచన'లో ఆ డిటెక్టివ్ కథలను పునఃప్రచురించడం జరిగింది.

ఇక ఇలాంటి రచనలు రాయడం ఆపేద్దామన్న ఉద్దేశ్యంతో కాబోలు డిటెక్టివ్ వేణు పాత్రను చంపేశారు – ఓ నవలలో. దానికి పాఠకుల నుంచి తీవ్ర నిరసన రావడంతో మళ్లీ ఆ పాత్రను బ్రతికిస్తూ మరో నవల రాసి ఆ రచనలను మరికొంత కాలం కొనసాగించేరు.

ఇదొక అనూహ్య పరిణామం!

ఇలాంటి సంఘటన మన సాహిత్యంలో మరొకటి లేదు.

ఆ పాకెట్ బుక్స్ సక్సెస్ ప్రభావంతో అనేకానేకమంది రచయితలూ, ప్రచురణకర్తలూ తామరతంపరగా పుట్టుకొచ్చేరు. అయితే అందులో అధిక భాగం మీద ఆంగ్ల రచనల అనుసరణ, ప్రభావం ఉండేది.

కానీ ఆరుద్రగారి రచనలు స్వకపోల కల్పితాలన్నది నిజం!

ఆయనలాగే ఆ రోజుల్లో పాకెట్ బుక్స్ సాహిత్యం సృష్టించిన రచయితలు ఇద్దరే ఇద్దరు. ఒకరు కొమ్మూరి సాంబశివరావుగారు కాగా, మరొకరు 'దాసు', 'సుజాత', 'డి.భవానీప్రసాద్' లాంటి కలం పేర్లతో రాసిన దాసరి సుబ్రహ్మణ్యంగారు. దాసరిగారి 'చందమామ' సీరియల్స్‌లో లాగానే ఈ అపరాధ పరిశోధక నవలల్లో కూడా డిటెక్టివ్, అసిస్టెంట్‌లు అసాధారణ తెలివితేటలు గల సామాన్యులు కావడం విశేషం!

దాసరిగారు ఇలాంటి నవలలు ఓ ఎనభై దాకా రాసి ఉంటారని అంచనా! ఇప్పటికి తొమ్మిది నవలలు లభ్యం. అందులో ఎనిమిదింటిని ఇప్పుడు రెండు సంపుటాలుగా వెలువరిస్తున్నాము.

ఆయన రాసిన మిగతా నవలలు ఎవరి దగ్గరనన్నా ఉండి అందించినా, సంపాదించి పెట్టగలిగినా కృతజ్ఞులము! ఇందుకు దాసరిగారి అభిమానులు సమధికోత్సాహంతో పూనుకోగలరని ఆశిస్తూ.....

శాయి

**241**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**




నవంబరు 'రచన' నవనవోన్మేషంగా తయారై చేతికందింది. శుభం!

ఈ సంచికలో 'ఏకానేకం' కథానిక వచ్చింది. అచ్చమైన చిన్నకథానికకి (పొట్టి కథ కాదు, కాదుగాక కాదు) పెద్ద నిర్వచనంగా నిలిచే గొప్ప కథానిక ఇది. వస్తుపరంగా, శిల్పపరంగా, ఇంత గొప్ప కథానిక ఈ మధ్య యుగంలో అతితక్కువగా వచ్చిన వాటిలో ఒకటి. సమకాలీన సామాజిక స్పృహ అంటూ గగ్గోలుపెట్టేవారికి కూడా కావలసినంత సాంద్రమైన వస్తువుతో అలరారుతోందీ కథానిక. చాసోగారి 'ఆఁవెత'ని గుర్తుచేసింది. ఎవరీ శారదగారు? పేరేమో ఆనాటి మహా నవలాకారుడు 'శారద'ని గుర్తుచేసింది... చిత్రంగా! కథానికకి ముందు వసుంధరగారు ఇచ్చిన ఇతివృత్త వ్యాఖ్య సార్వకాలీనము, సార్వజనీనము అయిన పదచిత్రంగా దృశ్యమానం అవుతూ అద్భుతంగా కుదిరింది. రచయిత్రికీ, వసుంధరగారికీ అభినందనలు! మీకు -- సరేసరి! హృదయగత భావనలు ప్రసరించే వున్నాయి కదా? పట్టువదలని విక్రమార్కుడు అనే పేరు పెట్టేశాను కదా?

*- విహారి (హైదరాబాదు)*

*(రచయిత్రి అడిలైట్(ఆస్ట్రేలియా)లో ఉంటారు.*

"Boinepalli, Sharada"

<Sharada.Boinepalli@dsto.defence.gov.au> *–సం॥)*

శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రిగారు నామకరణం చేసిన 'సరాగమాల' ద్వారా ఇతరుల కవితా సౌరభాలు అర్థశతాబ్దం క్రిందట నేను పంచిపెడుతున్న రోజుల్లో పాఠకులు నాకు మేకతోళ్లు పంపేవారు. ఆ ఉత్తరాలు గొప్పగా అమ్మకు చూపేవాడిని. నవ్వుతూ భర్తృహరి సుభాషితం 'పూలతో పాటు నార కూడా తలకెక్కుతుం'దని జ్ఞాపకం చేసేవారు. ఆ మాట రెండుమార్లు విన్న తరువాత జవాబుగా *'విడిగా పువ్వులు కృష్ణుని పాదాలపైనే! నారతో మాల కడితేనే ఆ వనమాలి మెడలో!!'* అన్నాను.

నిజం! నేను అరటి నారను. ఆముదపు చెట్టును. అంతకు మించి నాలో ఏదైనా కనబడితే అది డా. తాతిరాజు వేణుగోపాల్ (మరుమల్లెలలో), సోమంచి వినయభూషణ్ (కర్పూరకేళి) గార్ల దృష్టి దోషమే!

అయితే నాలో గొప్పతనం ఏదీ లేదా? – ఉంది. అది రెండు వైపులా పదునున్న విచ్చలవిడి బాకు. ఇతరుల రచనల దుమ్ము దులిపి పఠితల కందీయటం ఒక ధార. నాలో తప్పు చూపితే వెంఠనే బహిరంగంగా ఒప్పుకోగలగటం రెండవది.

– వే ఆ కృ రంగారావు (చెన్నయ్)

I am writing this letter on behalf of my Aunt, who is old, infirm yet interested in promoting good literature. She requested me to enclose two Cheques - one for Rs.1,116/- in favour of Dr Tatiraju Venugopal ; another for Rs.516/- in favour of Mr. Somanchi Vinayabhushana Rao.

This is a record of her appreciation of their writings in *'Rachana'* of November, 2012.

I request your good offices to reach these Cheques to the persons concerned. I have no method of doing it myself.

If you wish, you may announce her name - as Mrs. Leela B D Priya of Madras. She does not insist on it.

*- Dr L Mahesh Kumar (Chennai)*

*(Same were sent to the concerned writers. Thanks for the gesture of your Aunt. - Ed.)*

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. అక్టోబరు, 2012 'రచన'లో ప్రచురింపబడిన –* **మాయ : నాయుని కృష్ణమూర్తి ; కోణాలు : యోగానంద్** *– కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసే చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.*

*– సంపాదకుడు*

# గాజు గోడలు




> సెక్యులరిజం అనే పదం ఇప్పుడు ప్రపంచంలో అంతా ఇష్టపడుతున్నారు. అందులో కులం అనే పదం నిగూఢమై ఉండడమే అందుకు కారణమేమో!
>
> – వసుంధర

"**అ**యితే ఏమిటి నువ్వనేది? శేఖర్ భవిష్యత్తు నాశనం చెయ్యమనా?" – అడిగాడు భారత్ కొంచెం విసుగూ, ఆవేశం నిండిన గొంతుతో.

"అబ్బ, అంత చికాకెందుకు? అంత పెద్దమాటలెందుకు? ఇది మన వ్యవస్థలో పాతుకుపోయిన విషయమేగా? ముమ్ముందు అతనికి తలటెక్కు ఎక్కకుండా చిన్న మందు వెయ్యమంటున్నానంతే. పదేళ్ళ క్రితం 'డివీడీ' నీకు చేసిన నిర్వాకం మరిచిపోయావా?" – అడిగాడు డేవిడ్.

సంభాషణ సాగుతున్నది మాత్రం ఇంగ్లీషులో. డేవిడ్ అమెరికా పౌరుడు.

"డివీడీనా? ఓ.... ద్వివేదీ గురించా నువ్వంటున్నది. ఇంకా నయం, డేవిడ్ అన్నావు కాదు! ఇది బాగానే ఉంది, మా వాళ్ళు ఉరుమురిమి మంగళం మీద పడ్డట్టు అంటారులే. నేను దళితుణ్ణయి, ద్వివేదీ అగ్రకులస్తుడయినంత మాత్రాన అతను చేసిన పనులన్నిటినీ కులవ్యవస్థ రంగుటద్దాల్లోంచి చూడవలసిందేనా? అతను నన్ను ప్రమోషనుకి అప్పుడు రికమెండ్ చెయ్యకపోవడం సరైన పనని నేనెప్పుడూ అనుకోలేదు. నిజానికి తనని ప్రమోట్ చెయ్యకపోవడం సరైన పనని ఎవడు మాత్రం అంటాడు? అయితే అతను రూల్సు మనిషని అందరికీ తెలుసు. ప్రమోషనుకి నాలుగేళ్ళ వ్యవధి ఉండడం ఆ రోజుల్లో సాధారణం. అత్యధిక కార్యశీలత ఉన్న ఉద్యోగులకి తప్ప అంతకన్నా తక్కువ వ్యవధిలో ప్రమోషను ఇచ్చేవారు కాదు. అతను నా పని జాగ్రతగా పర్యవేక్షించడమే తన కర్తవ్యంగా తీసుకుని నిశితంగా పరిశీలిస్తే ఆ ప్రత్యేకార్హత నాకుందని గ్రహించేవాడేమో కానీ, అతనంత బాధ్యతైన మనిషి కాదు. అయినా మరుసటి ఏడు రికమెండ్ చేస్తాననే అన్నాడు కానీ అతనే కంపెనీ వదిలి వెళ్ళిపోవడం జరిగింది. ఒకరి చేతకానితనంవల్ల కలిగే దుష్ఫలితాలకు కపటత్వం కారణమనుకోరాదని చక్కగా చెప్పింది మీ ఇంగ్లీషు వాళ్ళేగా! సరే అతను కపటపు మనిషే అనుకో! అతని దుష్టత్వాన్ని ఖండించడానికి సిద్ధపడ్డ మనం కూడా అతనిలాగే ప్రవర్తిస్తే ఎలా?" – తన బాసు దగ్గర తనకున్న చనువుతో చిన్న లెక్చరు దంచాడు భారత్.

ఇక్కడ భారత్, డేవిడ్‌ల గురించి కొంచెం చెప్పవలసి ఉంది.

భారత్ పదిహేనేళ్ళుగా అమెరికాలో స్థిరపడ్డ ప్రవాస భారతీయుడు. కులానికి తక్కువగా జన్మించినా భారత్ దేశాల సరిహద్దులకు అతీతమైన మానవత్వాన్నే అన్నిటికన్నా మించిన విలువగా పరిగణిస్తాడు. అతను అమెరికాకు పెంపుడు బిడ్డయితే, డేవిడ్ స్వంత బిడ్డ. తరతరాలు బానిసత్వంలో అణగద్రొక్కబడిన నల్ల జాతీయుల వంశంలో పుట్టి చరిత్రలోని చీకటి అధ్యాయాలను మరచిపోలేకనో ఎందుకో కానీ అతనెప్పుడూ కొంత సంఘర్షణకు లోనైనట్టుగానే ఉంటాడు. ఇద్దరూ పన్నెండేళ్ళుగా ఒకే కంపెనీలో పనిచేస్తూ ఉండడమే కాకుండా కాలచక్రంలో చాలా సన్నిహితమైన స్నేహితులయ్యారు. డేవిడ్ భారత్‌కు నాలుగేళ్ళు సీనియరు. గత మూడేళ్ళుగా పై అధికారి కూడా అయినా వారి స్నేహానికి అదేమీ అడ్డుకాలేదు. అప్పుడప్పుడు ఓ సాయంత్రం కానీ, వారాంతంలో కానీ వారలా ఆఫీసు బయట ఎక్కడైనా కాసేపు ఆఫీసు రాజకీయాలతో సహా అవీ ఇవీ ముచ్చటించుకుంటూంటారు.

ఇన్నాళ్ళ పరిచయంలో అరమరికలు లేకుండా మాట్లాడుకున్న ఎన్నెన్నో విషయాల్లో భారతదేశంలోని వర్ణ వ్యవస్థా, దానికి అంతో ఇంతో సమాంతరంగా కనిపించే అమెరికా వర్ణ వ్యవస్థ కూడా చోటుచేసుకున్నాయి. భారతదేశపు వర్ణ వ్యవస్థ గీతాకారుడు చెప్పినట్టు *'చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః'* అని మొదలైనా, స్వార్థపూరితమైన అవకాశవాదం వల్ల వక్రభాష్యాలకు లోనైంది. అయితే అమెరికాలోనూ, మరికొన్ని పాశ్చాత్య దేశాల్లోనూ ఉండిన వర్ణ వ్యవస్థ మనిషి రంగుకు సంబంధించినది. తెల్లదనం ఎప్పుడూ సౌందర్యాన్నివ్వకపోయినా, మనసు కేవలం మనిషిలోని నల్లదనాన్ని మాత్రమే చూసేటట్టయితే తప్పకుండా మానసిక వైకృత్యాన్ని సూచిస్తుంది. రెండు వ్యవస్థల్లోనూ కూడా ఒక జాతి అణగద్రొక్కబడితే, దాన్ని సమర్థించుకుంటూ పబ్బం గడుపుకున్నదింకొక జాతి. అయితే నాగరిక సమాజానికి ప్రతీకగా రెండు వ్యవస్థల్లోనూ పరిణామం కలిగి నిమ్నజాతీయులకు చేయూతనిచ్చి, అభివృద్ధికి అవకాశాలిచ్చే ప్రణాళికలు ప్రారంభమయ్యాయి. ఈ విషయాలన్నీ మాట్లాడుకోవడమూ, తామిరువురూ ఇంచుమించుగా ఒకేరకమైన పరిస్థితుల్లో పుట్టిపెరగడమూ, క్రమేణా చిన్న సైజు ధనిక వర్గంలోకి వెళ్ళడమూ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

వేద

# అమ్ములు

శయనేషు రంభా కాగలిగినా
భార్యలందరికీ ఆ అవకాశం రాకపోవచ్చు.
కార్యేషు దాసీ కావడానికి మాత్రం
ఢోకా ఉండదు.

– వసుంధర

"అమ్మగారూ.... అమ్మగారండీ.... అమ్మగారండోయ్...."

పెరటి గుమ్మం తలుపు మీద ఇనుప గొళ్ళెంతో దరువేస్తూ ఎవరో అదే పనిగా అరుస్తున్నారు.

"అబ్బబ్బా.... ఏవిటా అరుపులు వచ్చేవరకూ ఆగలేవూ" – చీర చెంగుతో చేతులు తుడుచుకుంటూ వెళ్ళి తలుపు తీసి విసుగ్గా చూసాను. ఎదురుగా రంగు రంగుల మట్టిగాజులు నిండిన చేతుల్లో మాసిపోయిన వైరుబుట్ట పట్టుకు నుంచునుంది నూకాలు. జరీ అంచు వెంకటగిరీ చీర మడమలపైకి కట్టింది. కళ్ళను ముంచేస్తూ పులిమిన కాటుక వల్ల అసలే పెద్దకళ్ళు రెండింతలైనట్టున్నాయి. నొసటి మధ్య రూపాయి కాసంత కుంకుమ బొట్టు దిద్దేటప్పుడు పడ్డ హడావిడిని చెప్పకనే చెపుతున్నట్టుంది. కంగారుగా తుంచేసి అడ్డంగా కొప్పులో కూరివేసిన ముద్దమందారం ఆకుల మధ్య ఊపిరాడక అవస్తపడుతున్నట్టుంది. నూకాలు మొహంలో కళ కొట్టొచ్చినట్టు ఉంటుందేమో, చూసేవారికి దాని వంటి రంగు ధ్యాసకే రాదు. కాయకష్టంచేసే బలిష్టమైన వంటివాటం చూసినప్పుడల్లా ఏదో దేవాలయంలో చూసిన నల్లరాతి నాట్య శిల్పం ఠక్కున గుర్తొస్తుంది నాకు.

నూకాలుకి పెళ్ళయిన కూతురుందంటే ఒక పట్టాన నమ్మలేరు ఎవరూ. కూతురు పక్కనే నూకాలుని చూస్తే ఇద్దరూ అక్కాచెల్లెళ్ళనుకుంటారు తెలియని వాళ్ళు.

దాని వాలకం చూసి ఎక్కడికీ ప్రయాణం అని అడగబోయి ఆగాను.

పండుగలకీ, ప్రయాణాలకీ ఇలా ప్రత్యేకంగా ముస్తాబై కనిపిస్తుంది నూకాలు – 'రాములవారి ఊరేగింపు పల్లకీలా'. నూకాలు చేతులకీ, బుగ్గలకీ అంటుకున్న మందార పుప్పొడిని చూస్తూ, "ఏవే! ఎన్నిసార్లు చెప్పినా వినవుకదా. పువ్వుల నెందుకే అలా తుంచేస్తావు!" – చిరు కోపంగా అంటూ వెళ్ళి అరుగు చివర కూర్చున్నాను.

'ఆ.... ఊరుకోండమ్మా. పుట్టిన సోటే రాలిపోతే దాని బతుక్కి అర్ధవేవుంటాది. అందంగా కొప్పులోనో, దేవుడి పాదాల దగ్గరో సేరినప్పుడే కదా దాని ఇలువ పెరిగేది' అంటూ అలవాటుగా నన్ను దబాయిస్తుందనుకున్నాను. కానీ ఎందుకో మౌనంగా నా వెనకే వచ్చి చివరి మెట్టుమీద కూర్చుండి పోయింది. అప్పుడు గమనించాను. ఎప్పుడూ పాపికొండల మధ్య గోదావరిలా తెగ వయ్యారాలు పోయే నూకాలు ఏ క్షణాన్నయినా గట్టు తెగడానికి సిద్ధంగా ఉన్న వరద గోదావరిలా గంభీరంగా ఉంది. దాన్నలా చూడటం కొత్తగా ఎందుకో భయంగా ఉంది.

"అవతల నాకు చాలా పనుంది. నీతో కూర్చుంటే కాదు. ఇంతకీ ఎక్కడికో ప్రయాణమయినట్టున్నావ్ అలా మూగమొద్దులా కూర్చుంటే ఎలా, వచ్చినపనేమిటో త్వరగా చెప్పు" – కొంచెం విసుగ్గా అడిగాను – అలా అయినా దాని మౌనం బద్దలవుతుందేమో అని.

"అమ్మగారూ..." – గొంతులో ఏదో అడ్డుపడ్డట్టు ఆగిపోయింది నూకాలు.

"ఏంటే నూకాలు ఏం జరిగింది? మీవాళ్ళెవరికయినా వంట్లో బాలేదని కబురు తెలిసిందా. డబ్బులేవైనా కావాలా? అవునూ అమ్ములెలా ఉంది"

అమ్ములు పేరు వినగానే చివ్వున తలెత్తి చూసింది నూకాలు. నీళ్ళు నిండిన కళ్ళు. కురవడానికి సిద్ధంగా ఉన్న కారు మబ్బుల్లా ఉన్నాయి. అనుకున్నానులే. అమ్ములు గుర్తొచ్చుంటుంది.

"కూతుర్ని చూడటానికి వెళుతున్నావా?" అన్నాను అరుగు మీంచి లేవబోతూ.

భర్త దూరమయ్యాకా తన ప్రాణాలన్నీ కూతురు మీదే పెట్టుకు బ్రతికింది నూకాలు. కూతురికి పెళ్ళిచేసి పంపినప్పటినుండీ మరీ వంటరిదయిపోయింది. 'పోనీ నువ్వూ వాళ్ళతోనే ఉండవచ్చుగా' అని ఎవరైనా తమాషాకన్నా, "హత్.... పోయి అల్లుడి పంచన బ్రతకమంటారా?" అని అంతెత్తున లెగుస్తుంది.

(మిగతా భాగం పత్రికలో చదవండి)

ఈ కథారచయిత్రి తన చిరునామా తెలియజేయగలరు.
– సంపాదకుడు

జి. లలిత

## ప్రత్యేక రచన





# హత్యా సాహిత్యం

**ఆరుద్ర**

ఈనాడు ఆంధ్రదేశంలో విరిగా అమ్ముడవుతున్నవీ, విద్యావంతులు సైతం చాటుగా చదువుతున్నవీ అపరాధ పరిశోధక నవలలే! అయినా కొంతమందికి ఎందుకో ఈ సాహిత్యంపైన చిన్నచూపు, చెప్పలేనంత ఆగ్రహం, వల్లమాలిన ద్వేషం, దాచుకోలేని కడుపు మంట.

అనామక రచయితలందరూ అర్థరూపాయికీ, రూపాయికీ దొరికే పుస్తకాలు రెండు చేతులా రాసి మా కొట్లలో గుమ్మరించేస్తున్నారనీ, అణాకీ, అర్థణాకీ ఈ పుస్తకాలు అద్దెకి దొరుకుతున్నాయనీ అనవసరంగా చాలామంది బాధపడిపోతున్నారు. ఇలాంటి వాళ్ళ దిష్టి తగిలే ఈ మార్కెట్టు కూడా ఈ మధ్య పడిపోయింది. విశాల దృక్పథంతో చూస్తే ఇది శోచనీయమైన సంగతే!

లోగడ ఒక తరం కింద కొవ్వలివారి పుస్తకాలు ఆడవాళ్ళలోనూ, ఆలగా జనంలోనూ చదివే అలవాటుని పెంపొందించాయి. ఈ తరంలో డిటెక్టివ్ సాహిత్యం ఆ మంచి పనిని కొన్ని వందల రెట్లు అభివృద్ధి చేసింది. అపరాధ పరిశోధక రచనలు చదివి ఏదో ఒక పుస్తకం చదవకపోతే ఏమీ తోచనట్లు బాధపడే పాఠకుల్ని నేను చాలామందిని చూశాను.

థర్డు క్లాసు రైలు పెట్టెలో, పూర్వం, అనవసరమైన శుష్క సంభాషణలు ముక్కూ మొగం ఎరగని వాళ్ళ మధ్య జరుగుతూ వుండేవి. ఈ రోజుల్లో పాతికమంది కూర్చున్న బోగీలో పదిమంది చేతుల్లో పుస్తకాలుంటున్నాయి. అందులో ఆరు హత్యా సాహిత్య గ్రంథాలైనా, తతిమ్మా నాలుగు మంచి సాహిత్య పుస్తకాలే! ఈ నలుగురూ మాజీ డిటెక్టివ్ పాఠకులు అన్న సంగతి విస్మరించకూడదు.

ఈనాడు నవ సాహిత్యాన్ని సృష్టిస్తున్న రచయితలందరూ ఉత్తమ సాహిత్యవేత్తలు కారు. అయినా పేరుపడ్డ గొప్పవాళ్ళంతా ఒకనాడు ఇటువంటి గ్రంథకర్తలే! మిస్టరీ సాహిత్యపు హిస్టరీ తెలిసినవాళ్ళు ఈ సత్యాన్ని ఒప్పుకొంటారు.

ఈనాటి రచయితలు చేతకాక కొందరూ, చేతనై కొందరూ ఇంగ్లీషు నవలల ప్లాట్సుని తెలుగులోకి దింపేస్తున్నారు. తొలి రోజుల్లో వంగ సాహిత్యాన్ని సుప్రసిద్ధ సాహిత్యపరులు కూడా వడపోత పోశారు. వేంకట పార్వతీశ్వర కవులు ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాల ద్వారా ఎన్నో డిటెక్టివ్ రచనలు దేశానికిచ్చారు.




చిన్న కథలు వ్రాసి పెద్ద పేరు సంపాదించుకున్న శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారు 'రక్షబంధనము' అన్న పరిశోధక నవల ఏనాడో స్వతంత్రంగా వ్రాశారు. ఆంధ్ర విశారద తాపీ ధర్మారావు గారు 'వేగుచుక్క' గ్రంథమాల ప్రారంభంలో 'వాడే వీడు' అనే నవలకి తోడ్పడ్డవారే! మిల్టనూ, షేక్స్పియరూ మొదలైన మహానుభావులను అశువుగా కోట్ చేసే గంభీర సాంస్కృతిక ఉపన్యాసబ్రహ్మ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు 'కాలసర్పి' అనే హత్యా గ్రంథాన్ని అనువదించినవారే!

మహాకవి అభ్యుదయ ప్రవక్త శ్రీరంగం

శ్రీనివాసరావుగారు కూడా సర్ అర్థర్ క్యానన్ డైలు కథలను తెనిగిస్తే 'భారతి' వంటి మహత్తర సాహిత్య పత్రిక ఆ రోజుల్లో సచిత్రంగా అచ్చు వేసింది.




ఆ మాటకొస్తే సంస్కృతంలో మాత్రం మిస్టరీ, సీక్వెన్సూ, త్రిల్సూ వుండే సాహిత్యం లేదా?

శోధకుడి 'మృచ్ఛకటికం'లో రాజకీయం, సాంఘిక జీవితం అంతా పాత ప్రభుత్వాన్ని పడగొట్టే విప్లవకారుల సాహస కృత్యాలతో కూడుకొన్నదే! 'ముద్రారాక్షసం' గూఢచారుల చర్యలతో, గూడు పుఠాణీ కుట్రలతో, ఎత్తు పై ఎత్తులూ, టక్కులూ వున్న గ్రంథరాజమే కదా!

*'ప్రాచీన వాఙ్మయంలో అపరాధ పరిశోధక బీజాలు!'* అనే విషయంపైన ఉస్మానియా విశ్వవిద్యాలయం వాళ్ళ థీసిస్ వ్రాయించి ఎవరికైనా 'డాక్టరేట్' బిరుదు ఇవ్వవచ్చును.

ఇంగ్లీషు సాహిత్యంలో చాలా చాలా గొప్పవాళ్ళు డిటెక్టివ్ రచనలూ చేశారు. మిస్టరీ కథలూ వ్రాశారు. జి.కె. చెస్టర్‌టన్నూ, ఎర్నెస్టు హెమ్మింగ్‌వే మొదలైనవాళ్ళ పేర్లు కొట్టిపారెయ్యలేనివి. ఈనాడు ఆధునిక విజ్ఞానం సబ్ మెరీన్లు, రాకెట్లు మొదలైన మహత్తర విజయాలను లాభించకముందే వాటికి తన గ్రంథాల్లో బీజాలు వేసిన జూల్స్‌వెర్న్ ఋణాన్ని ఇరవయ్యో శతాబ్దం ఎన్నటికీ తీర్చుకోలేదు. జూల్స్ వెర్ను ఊహించిన జలాంతర్గామి పేరే తరువాత వాస్తవంగా రూపొందిన అటామిక్ సబ్‌మెరీను పేరు అయింది. సైన్సు ఫిక్షన్ పితామహుడు జూల్స్ వెర్న్ ఆ రచనలు చేయకపోతే ఆధునిక డిస్కవరీలు, ఇన్‌వెన్షన్లూ కొన్నాళ్ళు లేటుగా వచ్చేవి.

డిటెక్టివ్ సాహిత్యమంటే ఇప్పుడే కాదు, ఎప్పుడూ కొందరు చిన్న చూపు చూసేవారు.

ఇటువంటి వాళ్ళకి గుణపాఠంగా కొడవటిగంటి కుటుంబరావుగారు ఇరవయ్యేళ్ళ కిందట 'మారు పేర్లు' అనే నవలలో కొన్ని మెత్తని చీవాట్లు పెట్టారు! టి.వి. శంకరం అనే నామధేయుడు ఈనాడు హత్యా సాహిత్యాన్ని ఘాటుగా విమర్శిస్తూ వ్యంగ్యంగా తిట్టడంలో వుద్దేశం ఆ సాహిత్యాన్ని సమూలంగా వూడబెరకాలని కాదు; రచయితల చేతకానితనాన్ని దుయ్యబట్టడమే అని కుటుంబరావుగారూ వప్పుకుంటారు.

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి వంటి ఉత్తమ సాహితీపరులు ఇంగ్లీషు డిటెక్టివ్ నవలలు ఆసక్తితో చదువుతూ వుంటారు. తెలుగులో ఆ స్థాయి రచనలుంటే ఆయన మాత్రం ఎందుకు చదవరు!

నేడు ఈ పుస్తకాలు రాస్తున్నవాళ్ళకి చెయ్యి బాగా తిరగలేదు. చెయ్యి తిరిగిన సిద్ధహస్తులు వీటి జోలికి పోవడం లేదు. అందుచేత ఈ పరిస్థితి ఏర్పడింది.

ఏమాటకామాటే చెప్పాలి. సాధారణ సాంఘిక నవల వ్రాయటం 'భారతి'కి పద్యాలు వ్రాయడం లాంటిది. అపరాధ పరిశోధన నవల వ్రాయడం అష్టావధానం లాంటిది. తెలుగులో నిజమైన అష్టావధానులు కొద్దిమందే? వాళ్ళూ అదృశ్యమవుతున్నారు.

చదవనివాళ్ళు తిడుతున్నా అమ్మేవాళ్ళూ, కొనేవాళ్ళూ హత్యా సాహిత్యం వల్ల లాభం పొందుతూనే వున్నారు.

ఏ దేశంలోనైనా అపరాధ పరిశోధన నవల అమ్మకాలు పడిపోయిననాడు అసలు సాహిత్యపు అమ్మకాలూ పడిపోతాయి!

*మే గాడ్ ఫర్ బిడ్!!!*

*(పుస్తక ప్రపంచం : ఏప్రిల్, 1963 ;*
*'రచన' – మే, 1992 సంచికల నుండి)*

# బాపు

# రేఖా చిత్రాలతో

# అలనాటి ఆహ్లాదకర కథలు

## (1957 - 1968)

## వందకు పైగా కథలు - ఉజ్జాయింపుగా 700 పేజీలు

## 1/4 డెమీ సైజులో పూర్తి కాలికో హార్డ్‌బౌండ్ :: వెల : ????

**ఈ** బృహత్ కథాసంకలనం తయారీలో ఉంది. గత యాభై ఏళ్లుగా జాగ్రత్త చేసుకున్న నాకు నచ్చిన కథల నుంచి బాపు బొమ్మలతో ప్రచురింపబడిన కథలతో ఈ కథాసంకలనం తయారుచేయబడుతోంది. వీటిలో సింహ భాగం ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురింపబడినవి కాగా మచ్చుకి ఆనాటి మిగతా పత్రికల నుంచి కూడా ఓ పది కథలు ఉంటవి.

ఈ కథాసంకలనానికి లభించే ఆదరణను బట్టి ఆ తర్వాత ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నుంచి సింహ భాగం కథలతో (బాపు బొమ్మలతో) మరో కథాసంకలనం రూపొందించే ఆలోచన కూడా ఉంది.

ముందు మూడు పేజీలలో ఈ సంకలనం కోసం అనుకున్న రెండు అసంపూర్తి కథలను ఇవ్వడం జరిగింది. వాటి మిగతా పేజీలు అలభ్యం. రచనాభిమానులెవరి దగ్గరైనా ఈ కథలు పూర్తిగా ఉంటే వాటిని అందజేయ గలరు. అలాగే ఈ రచయితలిద్దరి అనుపానులు తెలియ జేయవలసిందిగా కోరడమైనది.

ఇంకా ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని ఈ క్రింది కథ లలో కొన్ని పంక్తులు అస్పష్టంగా ఉన్న కారణంగా వీటిని జాగ్రత్త చేసుకున్న వారెవరైనా ఉంటే ఆ వివరం తెలియ పరచవలసిందిగా కోరడమైనది :

- పట్టుబడిన దొంగ : 'భూపతి' : 19-4-1961
- క్రికెట్టూ - క్రీగంటి చూపులూ : ఆర్.యం. చిదంబరం : 31-5-1961
- జడ్జీగారి తర్పు : 'సాగరశ్రీ' : 7-6-1961
- తరహా మడిసి : 'ధరణి' : 21-6-1961
- స్వర్ణలత : మధురాంతకం దొరస్వామి : 21-6-1961
- హంసగమన : జె. రామచంద్రమూర్తి : 5-7-1961
- అల్పజీవి : ఆదివిష్ణు : 30-8-1961
- అనుకున్నదీ - అయినదీ : దర్భా భాస్కరం : 1-11-1961
- మాండ్యూకోపనిషత్తు : 'మృదంగ' : 21-9-1960
- మల్లెలు - మిథునరాశి : వై.వి.రామారావు : 7-6-1961
- జనస్థానం : 'వాసిష్ఠ' : 27-3-1963

(ఈ కథ ఆంధ్రపభ సచిత్ర వార పత్రికలోనిది)

- 'రచన' శాయి

(సంచాలకుడు)

# మాండూక్యోపనిషత్తు

'మృదంగ'



"రావోయ్, శేఖాంత్ రా! మర్యాదెల్లి! వసారా దాకా రాలేదు" అన్నాడు గుర్నాథం అప్పుడే రిక్షా లోంచి దిగుతున్న సూర్యాన్ని చూస్తూ.

"ఏ దరిద్రుడో పిన్నీ! మీ ఇంటిని పావనం చేయడా నికి స్వామి సూర్యానందులు విచ్చేశారు" అన్నాడు ఇంట్లోకి తిరిగి కేకలు వేస్తూ.

శ్రీరామలక్ష్మి ఇంట్లో గొంతుబంటి పనుల్లో మునిగి ఉంది. గుర్నాథం పిలుపులు విని పనులన్నీ అవతల వక్కా పెట్టి వీధిగుమ్మంలోనికి వచ్చింది. సూర్యాన్ని చూసి ఆమె ముఖంలో ఓ ఆనందరేఖ తాండవించింది. "రా నాయనా, రా! ఇదేనా రాక?" అన్నదామె రిక్షా దిగి నించున్న సూర్యంతో. "నీ కోసం మా అమ్మ కలవరిపోతోందోయ్!" అన్నది ధిలాసాగా అతని దగ్గరగా వచ్చి నిలబడుతూ.

"అవున త్తయ్యా! ఇప్పుడే వస్తాను" అన్నాడు సూర్యం ముఖాన చెమటలు తుడుచుకుంటూ. రిక్షా వాడు సూర్యం సంచి ఇంట్లో ఉంచేశాడు. సూర్యం వాడికి డబ్బులివ్వబోతుంటే, గుర్నాథం అడ్డుపడి "కాస్త ఆగవోయ్ బావా! ఇలాటి గొరిక విషయా లన్నీ నా బోటివారికి వదిలేయ్!" అన్నాడు మురిపెంగా.

ఇంతలో పిల్లలంతా "బావొచ్చాడు, బావొచ్చాడు" అంటూ సూర్యాన్ని చుట్టేసేసరికి అతనేదో లోకంలో తికమకలయిపోయాడు. ఈ గొడవ విని లోపల్నుంచి రాఘవేంద్రరావుగారు కూడా వచ్చారు. "ఓహో! నీవటోయ్!" అన్నారు సూర్యాన్ని పలకరించి నవ్వుతూ. "అబ్బాయిలూ! మీరంతా వెళ్ళి ఆడుకోండి! బావని కాస్త విశ్రాంతి తీసుకో నివ్వండి" అని పిల్లల్ని చూసి గద్దించారు. పిల్లలంతా గోలగా వెళ్ళిపోయారు. గుర్నాథం ఇచ్చిన డబ్బులు తీసుకొని రిక్షావాడు కూడా వెళ్ళిపోయాడు. మిగతా బంధువులంతా చుట్టూచేరారు.

"రెండురోజులు ముందుగానే రాలేక పోయావు టోయ్?" అని ప్రశ్నించారు రాఘవేంద్రరావుగారు యథాలాపంగా.





# జనస్థానం

**మహారాణి** సుమిత్రాదేవి అంతఃపురంలో చేటీ జనాధ్యక్షురాలు వసుంధర చాల సంభ్రమంతో మహారాణి సన్నిధానానికి వెళ్తున్నది. ఆమె నడకలోని సంభ్రమం పరిచారికా వర్గాన్ని హడలుగొడుతున్నది. వసుంధర, మహారాణిని సమీపించింది.

సుమిత్రాదేవి వ్యాఘ్రచర్మంచే కప్పబడిన పెద్ద ఆసనంపై కూర్చొని ఉంది. తెల్లని వస్త్రాలను ధరించి, ఆమె వేదిగతాగ్నిజ్వాలవలె పవిత్ర భీకరంగా కన్పిస్తున్నది!

"వసుంధరా! ఏం విశేషం?" అని ప్రశ్న.

"మహారాణీ! చాలా రహస్యమైన విషయాన్ని తమతో మనవి చేయడానికి వచ్చాను."

సుమిత్రాదేవి చుట్టుప్రక్కల ఉన్న పరిచారికావర్గాన్ని సాభిప్రాయంగా చూచింది. అందరూ ఆ చోటు విడిచి జారుకొన్నారు. అంతఃపురం గోడలకు చెవులుంటాయన్న సత్యం వసుంధర వంటి అనుభవజ్ఞులకు తెలియని విషయం కాదు. ఆమె మహారాణికి దగ్గరగా వెళ్లి, శ్వాస తగలనీయకుండా హస్తతలాన్ని అడ్డంగా పెట్టుకొని, మహారాణి చెవిలో గుసగుసలాడింది.

"హాఁ! ఎప్పటినుంచి?" అని అడిగింది సుమిత్రాదేవి. ఆ ధ్వనిలో ఆందోళన, భయం, శోకం మిళితమై ఉన్నాయి.

"ఈరోజే తెలిసింది."

"మరెవరికైనా ఈ విషయం తెలుసా?"

"బ్రహ్మకి కూడ తెలియదు, మహారాణీ!"

"వసుంధరా! నేను భగవాన్ వసిష్ఠులవారిని రహస్యంగా చూడాలి."

"చిత్తం, మహారాణీ! నేనే రహస్యంగా వెళ్లి తీసుకొని వస్తాను."

* * *

ఆనాడు మధ్యాహ్నం మైత్రావరుణి వసిష్ఠ మహర్షి సుమిత్రా సదనానికి వెళ్లారు. సుమిత్రాదేవి గురు సన్నిధానంలో వసుంధర చెప్పిన రహస్య వృత్తాంతాన్ని చెప్పింది. వసిష్ఠ మహర్షి సావధానంగా అంతా విన్నారు.

"రాజమాతా! ఇలాంటి సందర్భాల్లో మనం కఠినమైన రాజనీతిని అవలంబించాలి. వసుంధర, నీవు, నేను — ఈ ముగ్గురికి తక్క ఈ విషయం ఎవరికినీ తెలియకూడదు. ఇదంతా సుఖాంతంగానే పరిణమిస్తుందని నా అంతరాత్మ చెబుతున్నది. ఈ సాయంకాలమే ఒక ప్రకటన చేయించాలి. ప్రకటన ఈవిధంగా ఉండాలి: 'యువరాణి ఊర్మిళ దీర్ఘమైన యోగనిద్రలో ఉంది. కాబట్టి లక్ష్మణావతి సౌధం దగ్గర ఎట్టి శబ్దమూ ఎవరును చేయరాదు. చేటీ జనాధ్యక్షురాలు వసుంధర తక్క మరెవరును సౌధంలోనికి వెళ్లకూడదు. అలా వెళ్లడానికి ప్రయత్నించినవారు కఠినంగా శిక్షింపబడుతారు. ఇదే శ్రీరామ పాదుకా ప్రతినిధి యువరాజ శత్రుఘ్నుని రాజశాసనం' అని."

"మహాత్మా! మీరు చెప్పినట్లే చేస్తాను. కాని శత్రుఘ్న కుమారుని ...." అని మాటమధ్య ఆపేసింది, సుమిత్రాదేవి.

"రాజమాతా! ఆ పనిని నేను నెరవేరుస్తాను."

భగవాన్ వసిష్ఠ మహర్షి వెళ్లిపోయారు. మర్నాడు ప్రొద్దున్నే రాజశాసనం ప్రకటింపబడింది.

* * *

"లక్ష్మణా! ఇదో, చూడు, గౌతమి గమన విన్యాసం ఎంత మనోహరంగా కన్పడుతున్నదో! ఒక చోట ఎగిరి గంతులు వేస్తున్నది. వేరొకచోట స్థాయీభావాన్ని పొందిన గానప్రవాహంవలె గంభీరంగా నడుస్తున్నది. ఇక్కడ చూడు. తాళగతులను అవగాహన చేసుకొన్న మహానర్తకివలె సుళ్ళు తిరిగి భీకర ఘట్టనలతో రాళ్లపై నుండి దొర్లుతున్నది! ఈ ప్రాంతంలోనే చదునైన స్థలంచూచి మనం ఆశ్రమనిర్మాణం చేసుకొంటే బాగుంటుంది. ఏం, సీతా, నీవేమంటావు?"

సీతాదేవి కోదండపాణి కోదండాన్ని వల్లని ఆకు పసరుతో బాగా రుద్ది మెరుగుదిద్దుతూ, తన మనోహరుని చూచి, "ప్రాణనాథా! మీ కంటికి ఏది ఇంపుగా ఉంటుందో అది నాకంటికి శతాధిక మాధుర్యాన్ని చేకూర్చేదిగా ఉంటుంది. ఈ ప్రాంతం ఎంతో రమణీయంగా ఉంది!" అని అన్నది.

లక్ష్మణుడు గండ్రగొడ్డలిని చే ధరించి భూమిని చదును చేయడానికి పూనుకొన్నాడు. ఇంతలో మధురాతిమధురమైన వేణునాదం

వాయు మండలంలో అలలను లేపుతూ వారి కర్ణ కుహరాల్లో ప్రవహించింది. ఎంతో కమ్మగా ఉంది ఆ నాదం!

"మానవా, సీతా! విధాత అద్భుత సృష్టి. సామాన్యమైన వేణు దండంలో ఎంత శ్రేష్ఠమైన నాదం ఉబుకుతుందో! అదే వేణుదండం మంత్ర పూతమైనప్పుడు నిప్పులు క్రక్కుతుంది. ప్రళయాన్ని కూడ లేపుతుంది" అని అంటూ లక్ష్మణునివైపు తిరిగి, శ్రీరాముడు "లక్ష్మణా! వెళ్లి ఆ గానం ఎవరి వాయుపూరితంలోంచి నిర్గమిస్తోందో చూచుకొని రా. ఆ బండరాతి మీద మేమిద్దరం నీ రాకను ఎదురు చూస్తూ కూర్చుంటాం" అన్నాడు.

లక్ష్మణుడు మితభాషి. వానికి వదినె, అన్న— వీరిద్దరూ దైవస్వరూపులు. వారి ఆజ్ఞ వానికి శిరసా ధార్యం. వెంటనే శబ్దంవస్తున్న దిక్కును అనుసరించి వెళ్లడానికి తయారయ్యాడు.

"లక్ష్మణా! ఈ గోదావరికి అవతల ప్రదేశమంతా జనస్థాన రాజ్యానికి సంబంధించినది.

## 'వాసిష్ఠ'

రాక్షసరాజు ఖరుడు దాన్ని కఠినంగా పాలిస్తున్నట్లు ఇచ్చట ఋషిగణం చెప్పిన మాటను మరచిపోవద్దు. ఈ శబ్దం ఒకవేళ రాక్షస మాయగా ఉండనూ వచ్చు" అన్నాడు రాఘవుడు.

"అన్నయ్యా! మీ తమ్ముని భుజబలాన్ని శంకిస్తున్నారా?" వాని వృషభాక్షముల్లో ఎరుపు జీర మెరసింది.

శ్రీరాముడు మందహాసం చేశాడు. సీతాదేవి ఓరకంటితో సాక్షేపంగా భర్తవైపు చూచింది.

"సౌమిత్రీ, కాదయ్యా. వట్టిచేతులతో వెళ్తుంటే చెప్పాను. ఆయుధధారివై వెళ్లవోయ్!"

లక్ష్మణుడు రామాజ్ఞను శిరసావహించి వెళ్లాడు.

• • •

ఒక నల్లని యువతి గుబురుగా పెరిగిన అశోక వృక్షం క్రింద రాతిపై కూర్చొని ఉంది.

కర్తవ్య నిర్వాహణానికి మించిన ఉత్తమ ధర్మమేమీ లేదు. సాఫల్యం సిద్ధించితే జీవితం తరిస్తుంది. సతీపతులలో ఒకరు ఆ విధంగా కట్టుబడినప్పుడు రెండవవారి కర్తవ్యం ఏమిటి ?



Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.